బీఆర్ఎస్ నాయకుల ముందుస్తు అరెస్టు

● **చర్లపల్లి:** భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి నిరసన నేపథ్యంలో ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావును హౌస్ అరెస్టు చేసి మిగతా నాయకులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, బేతాల బాల్‌రాజు, రహీంలను అరెస్టు చేసి కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

● **రామంతాపూర్:** భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి నిరసన నేపథ్యంలో నాచారం బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి,లేకుల పల్లి రాంచందర్,దాసరి కర్ణ,మంగోలి శివ,నడిగూటి బాల్‌రాజు,దాసరి నర్సింహ,సాంబ,తెగుళ్ల శ్రీనివాస్ దయాకర్‌రెడ్డి,రాపోల్‌సతీశ్ , తండా వాసుదేవ్ గౌడ్‌ల నాచారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

● **మల్లాపూర్:** మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులను నాచారం పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నేతలు తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, సతీష్, వాసుదేవగౌడ్, దయాకర్‌రెడ్డిను అరెస్టు చేసి నాచారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

● **మేడ్చల్ కలెక్టరేట్/ జవహర్‌నగర్:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తుగా ఆదివారం అరెస్ట్ చేశారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కౌన్సిలర్ రమేశ్ గౌడ్, పలువురు నాయకులు ఉన్నారు. అదేవిధంగా మాజీ మేయర్ కావ్యను ముందస్తుగా అరెస్ట్‌చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు.

పోచారం: పోచారం బీఆర్ఎస్ నాయకులను ఆదివారం పోలీసుల అరెస్టు చేసి ఆతరువాత విడుదల చేశారు. పోచా రం సీఐ రాజు వర్మ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ కౌన్సిలర్లను అన్నోజిగూడ లోని ఇండ్ల వద్ద నుం చి ఏడు మందిని పోలీస్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికతో విడుదల చేశారు.

నేరేడ్‌మెట్ : స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత



రామంతాపూర్: స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ రూరల్ : మైసమ్మగూడలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు

ఘట్‌కేసర్: ఎన్ఎఫ్‌సీనగర్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్ గౌడ్

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు

● వివేకానందుడి చిత్రపటాలు, విగ్రహాలకు ఘన నివాళి ● పాల్గొన్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

కాప్రా: హెచ్‌బీకాలనీలో వివేకానందుడి విగ్రహానికి పూలమాలవేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి: వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు

ఘట్‌కేసర్: చందుపట్లగూడ చౌరస్తాలో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ సంగీత ప్రభాకర్ రెడ్డి తదతరులు.

ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఏసీపీ చక్రపాణి, సీఐ పరశురాం తదితరులు.

రామంతాపూర్,జనవరి 12 : చిలుకానగర్ డివిజన్ ఈరెలి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయులు వివేకానందుడని కొనియాడారు. ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్,తోపాటు బీఆర్ఎస్ నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

● **కాప్రా:** స్వామి వివేకానందుడి జయంతి సందర్భం గా హెచ్‌బీకాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజ య్య, బాలరాజు, రామకృష్ణ, నవీన్‌గౌడ్, కుమార్, లింగం, చారి, బాల య్య పాల్గొన్నారు.

● **పోచారం:** పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎన్‌టీపీసీ చౌరస్తాలో యువకులు వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకుడు బిక్కునాయక్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేష్‌నాయక్,కౌన్సిలర్ మహేష్,నాయకులు ఉన్నారు.

● **నేరేడ్‌మెట్:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతంనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

● **మేడ్చల్‌రూరల్:** మండలంలోని పలు గ్రామాల్లో, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలో ఆయన విగ్రహానికి మున్సిపల్ కౌన్సిలర్లు పెంటయ్య, మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులుపూలమాల వేసి నివాళులర్పించారు.

● **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి చందుపట్లగూడ చౌరస్తాలోని స్వామి వివేకానందుడు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ సంగీత ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్లు రమాదేవి మహిపాల్ గౌడ్, వెంకట్ రెడ్డి వివేకనందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అవుషాపూర్‌లో మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్ పరశురాంలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, జనవరి 12: చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లి ఈసీనగర్‌కాలనీ హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి కాలనీలోని సమస్యలను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈసీనగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అనంతరం ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ సభ్యులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జగ్గారాజు, ఉపాధ్యక్షురాలు పద్మిని, కోశాధికారి ఇందిర, కాలనీవాసులు,నాయకులు జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్‌రెడ్డి, ప్రభుగౌడ్, రాజుగౌడ్, భానచందర్, వెంకట్‌రెడ్డి, నవనీత, పాండు ముదిరాజ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సామల కృష్ణ

సామల కృష్ణ.

రామంతాపూర్, జనవరి 12: బీరప్పగడ్డ భక్తమార్కండేయ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా సామల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. బీరప్పగడ్డ కమ్యునిటీహాల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు.ప్రధానకార్యదర్శి మెన్నం రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జి.సత్యనారాయణ,నాగరాజు, శివకుమార్,చంద్రం,వెంకటేశ్, యాదగిరి, మల్లేశ్, బాలకృష్ణ, శ్రీనివాస్, మారుతి, శ్రీనివాస్, బాల్‌రాజు,లోకనాథం,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవాలి

ఘట్‌కేసర్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్.

ఘట్‌కేసర్, జనవరి 12: పేదలను ఆదుకునేందుకు గాను ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహ ఉండాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కంపర్ట్ చర్చి ఆధ్వర్యంలో సర్ నా సౌజన్యంతో చేపట్టిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్‌లో చెంగిచర్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు పర్వతాలు కురుమ, సభ్యుల ఆహ్వాన మేరకు ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతికిశోర్‌గౌడ్,కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,పలువురు నాయకులు ,కురుమ సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మూడుచింతలపల్లిలో మాజీ సర్పంచ్ జాము రవి, మాజీ ఉపసర్పంచ్ వంగ వెంకటరమణారెడ్డి, నాయకులు వేణుగోపాలరావు, సుధాకర్‌నాయక్, శ్రీశైలం, భూపాల్‌రెడ్డి, బాబు, రవి, సందీప్‌రెడ్డి, బాలకృష్ణ, రాము, తదితరులు నివాళులర్పించారు.

మేడ్చల్ మున్సిపల్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు.

'లక్ష దప్పలు వెయ్యి గొంతుకులను' విజయవంతం చేయాలి

కీసర, జనవరి 12: ఫిబ్రవరి 7న జరిగే లక్ష దప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగపై ఉందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అన్నారు. కీసరలో ఆదివారం మాదిగల నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 మంద కృష్ణ మాదిగ నాయకత్వ పోరాట ఫలితమే సుప్రీం కోర్టు తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు సుదర్శన్, తుడుం యాదగిరి, తుడుం శ్రీనివాస్, బక్కని కుమార్, తాళ్ల కిరణ్, కాసుకుంట్ల శ్యాంకుమార్, బంటు శ్రీనివాస్, కట్ల శంకరయ్య, కె. సంతోష్, చినింగని బాల్‌రాజ్, పార్నంది వేణుగోపాల్, రామారం రమేశ్, తుడుం భరత్, శీలం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను రక్షించుకోవాలి

రామంతాపూర్,జనవరి12: మన సంస్కృతిసంప్రదాయాలను మనమందరం రక్షించుకోవాల్సిన అవసరముందని ఉప్ప ల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులు,గంగిరెద్దుల ఆటలు, హరదాసుల కథలు ఆహుతులను ఎంతో ఆకర్షించాయి. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బహుమతులతో పాటు రూ. 10వేల నగదును అందజేశారు.కార్యక్రమంలోట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి. అసోసియేషన్ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి,ఇంటెలిజెన్స్ డీఎస్పీ నర్సింహారెడ్డి,శిల్పారెడ్డి, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, వీరారెడ్డి, అర్జున్‌రెడ్డి,ధర్మారెడ్డి,శ్రీనివాసరావు,చంద్రశేఖర్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి,చిరంజీవి, మంజుల, స్వప్న,నరేంద్రచౌదరి పలువురు మహిళలు పాల్గొన్నారు.



రామంతాపూర్: ఉప్పల్ భగాయత్‌లోజరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

ఉప్పల్ శిల్పారామంలో ..

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం సంక్రాంతి సంబురాల్లో భాగంగా గంగిరెద్దులు,హరిదాసులు,బుడుబుక్కల,జంగ మ దేవరలు,పిట్టల దొర, ఎరుకలసాని,విన్యాసాలు ఆహుతులను ఎంతో ఆకర్షించాయి. భోగిపాటలు, గోదాకల్యాణం, కూచిపూడి నాట్యం,భరత నాట్యం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాగధ్వీరి, వరుణప్రియ, వింధ్య, వెన్నెల, హాసవిక, సహస్ర, యుక్త, తేజస్విత,భవ్యశ్రీ, హాలివిక,పాల్గొన్నారు.

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ని 4వ వార్డు కౌన్సిలర్ సరస్వతి ఆధ్వర్యంలో ఆ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇద్దరికి ప్రథమ, ద్వితీయ బహుమతి అందజేసి పాల్గొన్న వారందరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ 15వ వార్డులో కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాదిరెడ్డి స్వప్న ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగారూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.1500 అందజేయడంతో పాటు పాల్గొన్న 114 మంది మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు షఫీ, కాలనీ అసోసియేషన్ సభ్యులు మూర్తి, వెంకటరమణ, జశ్వంత్ సింగ్, సుధాకర్, ప్రభాకర్, ప్రవీణ్, వెంకట్, నవీన్, అంజిరెడ్డ, కాలనీలోని మహిళలు పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో బహుమతులు అందుకున్న మహిళలు, యువతులు

రామంతాపూర్: ఉప్పల్ శిల్పారామంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా హరిదాసుల ప్రదర్శనలు.

మేడ్చల్ కలెక్టరేట్: నాగారంలో బహుమతులను ప్రదానం చేస్తున్న కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ స్వప్న

కాంగ్రెస్ కార్పొరేటర్ బీజేపీలో చేరిక

జవహర్‌నగర్, జనవరి 12: కాంగ్రెస్ పార్టీలో ప్రజాప్రతినిధులకు ఆత్మగౌరవం లేదని, ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీలోకి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వరుస కడుతున్నారని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జవహర్‌గర్ కార్పొరేషన్‌కు చెందిన 26వ డివిజన్ కార్పొరేటర్ పానుగంటి బాబు ఆధ్వర్యంలో 120మంది కార్యకర్తలతో కలిసి ఆదివారం ఎంపీ ఈటల సమక్షంలో బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పానుగంటి బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి చేరుతలేవని, పార్టీలో కష్టపడేవారికి గౌరవం లేదని అన్నారు. రానున్న రోజుల్లో జవహర్‌నగర్ నుంచి బీజేపీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, కమల్, కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీ చేరిన కార్పొరేటర్ పానుగంటి బాబు

రేషన్ బియ్యం పట్టివేత..ఇద్దరు అరెస్టు

ఘట్‌కేసర్, జనవరి 12: రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 3.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్న ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి అవుషాపూర్‌లో జరిగింది. ఇన్స్పెక్టర్ పరశురాం కథనం ప్రకాం..అవుషాపూర్‌లో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపురం జోగ్య తండాకు చెందిన గుగులోతు నందియా(58), గుగులోతు కిషన్(54) రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని విచారించగా ప్రజల నుంచి తక్కువ ధరకు కొని రైస్ మిల్లులకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 3.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that we are carrying out a title due diligence exercise for our Clients, in regard to the property described in the schedule hereunder ("Schedule Property") pertaining to Villa House No.3-38 on Plot No.38 in Survey Nos.100, 103, 104, 110, 111 admeasuring 220 Sq yards or 183.92 sq metres situated at Majeedpur Village and Gram Panchayath Shameerpet Mandal Medchal Malkajgiri District pertaining to Sri P Purushotham S/o Late Papatla Balakrishna Murthy, who represented that he is the absolute owner and exclusive possessor of the Schedule Property and has unrestricted and absolute rights over the Schedule Property including the rights to sell, transfer, or otherwise alienate the Schedule Property. Any person (s) having or asserting any right, tittle, claim or interest of whatsoever nature, or having any objection/s of any manner to any transaction in relation to the Schedule Property, is/are hereby called upon to notify the undersigned with documentary proof, within **14 (fourteen)** days from the date of publication of this notice. In case no such notice is received by the undersigned within 14 (fourteen) days from the date of publication of this notice, it shall be deemed that the title to the Schedule Property is clear, marketable and free from encumbrance/s of any nature whatsoever, and that no person other than the owner have any right, title, interest or claim with regard to the Schedule Property, and that all other subsisting rights, title, interest and claims (if any) in the Schedule Property have been fully and completely waived for all intents and purposes.

SCHEDULE PROPERTY

All that the Villa House No.3-38 constructed on Plot No.38 in Survey Nos.100, 103, 104, 110, 111 admeasuring 220 Sq yards or 183.92 sq metres situated at Majeedpur Village and Gram Panchayath Shameerpet Mandal Medchal Malkajgiri District and bounded by: EAST LAYOUT ROAD WEST LAND OF M/S DHYANAPRASTHA SEVA SANGAM NORTH PLOT NO.39 SOUTH PLOT NO.37

For and on behalf of our Clients
GURUVULA SHASHIDHAR VASAVI GURUVULAW, ADVOCATES
Plot No.35 HNO.8-3-315/18 Maruthinagar Srinagar Colony Hyderabad 500 045
+9140 79629203 - Mobile No. 98480 95939
Email Id - guruvulas@gmail.com